


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం, 11 జూన్ 2025

8 పేజీలు


## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన మంత్రి 'నిమ్మల'





**పోలవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మలరామానాయుడు పోలవరం ప్రాజెక్టును మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిధిలోని ఎగువ, దిగువ కాఫర్ డ్యాం, గ్యాప్ వన్ డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాం, టీవాటరింగ్ వంటికీలక ప్రాంతాలను పరిశీలించారు. ప్రాజెక్ట్ పురోగతి గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో తలెత్తుతున్న సమస్యలపై సమీక్షనిర్వహించి,వేగంగాపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఏజెన్సీలతో సమీక్ష జరపనున్నారు. 3కట్టర్లతో డయాఫ్రమ్ వాల్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. వర్షాకాలంలో అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారు. ఎగువ కాపర్ డ్యాముబలోపేతం చేయడానికి బట్రస్ డ్యాంపనులు దాదాపు పూర్త య్యాయి వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా చేస్తాయని మంత్రి తెలిపారు.

**-రామవరం నిర్వాసితుల సమస్య పరిష్కారానికి హామీ**

-అల్లూరి సీతారామరాజు జిల్లా వి.ఆర్.పురం మండల రామవరం గ్రామానికి చెందిన నిర్వాసితులు 266 భూసేకరణ బాధిత కుటుంబాల్లో 104 కుటుంబాల పరిహారాలుపెండింగ్లో ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రాజెక్టును సందర్శించిన

- తరువాయి 2లో..

## పంట కాలువలు కలుషితం చేస్తే
# తస్మాత్ జాగ్రత్త

- మురుగు డ్రైన్ లేకుండా సాగు చేస్తే లైసెన్స్ రద్దు
- ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు హెచ్చరిక

**ఉండి మేజర్‌న్యూస్:** ఆక్వా సాగు చేస్తూ కలుషిత నీరు పంట కాలువలలోకి వదిలితే సహించేది లేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన ఆక్వా రైతులపై చర్యలు తప్పవని, ప్రజా క్షేమమే నా లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి,ఉండి ఎమ్మెల్యేకనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ గత కొంతకాలంగా మీడియా ద్వారా ఆక్వా రైతులకు చాలాసార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఆక్వా రైతులలో మార్పు రాలేదని,తమ స్వార్ధ పూరిత ప్రయోజనంకోసం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనిచేపలురొయ్యలు చెరువుల లోని కలుషిత నీరును పంట కాలువాల్లోకి వదిలి ప్రజల ప్రాణాలకి హాని కలిగిస్తున్నారని అటువంటి



రైతులపై చట్టపరమైనచర్యలుతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఫోటో కొట్టు ప్రైస్ పట్టు అనుకార్యక్రమంలోభాగంగా ఉండి నియోజకవర్గం లోని కాళ్ళ ఉండి మండలాలలో ఆక్వా చెరువులో నీరు పంట కాలువలలోకి వదిలిన దృశ్యాన్ని ముగ్గురు విలేకరులు ఫోటోతీసి

- తరువాయి 2లో..

## 30 రోజుల్లో ఏలూరులో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

- విధుల్లో చివరి రెండు స్థానాలలో నిలిచిన వారిని తొలగిస్తా
- పౌరుల సేవల ఫిర్యాదు ఫోన్ నంబర్ 08812-232101
- పురమిత్ర' యాప్ ప్రతీ ఒక్కరికీ తెలియాలి : జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న 30రోజుల్లో ఏలూరు నగరంలో పారిశుధ్యం పూర్తి స్థాయిలో మెరుగుపడాలని,మార్పునేటినుండి మొదలు కావాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సిబ్బందితో పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్ళు, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం, అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశుద్ధ్యానికి ఎంతోమంది సిబ్బంది, పర్యవేక్షణ అధికారులు, వాహనాలు ఉన్నప్పటికీ ఏలూరు నగరంలో ప్రతీచోటా అపరిశుభ్రంకనిపించడం శోచనీయమని, ఇటువంటి పరిస్థితి

- తరువాయి 2లో..





## జిల్లా స్థాయి యోగా పోటీలు విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర 2025లో భాగంగా యోగా ప్రదర్శనలు, పోటీలు, యోగ అభ్యాసం పట్ల ప్రజలలో అవగాహన పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా అనేక యోగ కార్యక్రమాలను, ర్యాలీలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈనెల21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ, మండల స్థాయిలలో నిర్వహించిన యోగ పోటీలలో గెలుపొందిన వారికి భీమవరం పట్టణం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం యందు జూన్ 10 నుండి మూడు రోజులు పాటు జిల్లాస్థాయి యోగ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యోగా కార్యక్రమాలలో సూర్య నమస్కారాలు, యోగాసనాలు, గీత శ్లోకాలు, భగవద్గీత ఆవశ్యకతమైన వ్యాసరచన, గీత క్విజ్ పోటీలను మూడు కేటగిరీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీ నుండి 10 నుండి 18 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారికి పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జూన్ 11 బుధవారం 18 నుండి 35 సంవత్సరముల వయసుగల వారికి,జూన్ 12 గురువారం 35 సంవత్సరముల పైబడిన వారికి యోగ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నలుగురు జ్యూరీ సభ్యులు

- తరువాయి 2లో..

## తల్లిని హత్య చేసిన కేసులో కుమారుడికి యావజ్జీవ శిక్ష

**రూ.5వేల జరిమానా**

**:జిల్లా సెషన్స్ జడ్జ్ ఫ్యామిలీ కోర్టు తీర్పు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మానిటరింగ్ సెల్ కోర్ట్ ద్వారా ముద్దాయిలకు శిక్ష పడుటలో సత్ఫలితాలు వస్తున్నాయి. ఏలూరు జిల్లాలో ప్రత్యేక ప్రాధాన్యత అంశాలు కలిగినటు వంటి కేసుల విచారణ కొరకు ఏర్పాటు చేయబడిన కోర్ట్ మోనటరింగ్ సెల్ సిబ్బంది పర్యవేక్షణ వలన ముద్దాయి లకు శిక్షలు పడుతూ బాధితులకు న్యాయం జరుగుతున్నది. అందులో భాగంగా ఏలూరు జిల్లా 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ ఫ్యామిలీ కోర్టు న్యాయ మూర్తి వై. శ్రీనివాస్ తడికలపూడి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 66/ 2024 అండర్ సెక్షన్ 302 ఐపీసీ కేసులో

- తరువాయి 2లో..

## యజమాని ఇంటికి కన్నం వేసిన నిందితుడి అరెస్టు ..

**- రూ.23.76 లక్షలు విలువైన 33 కాసుల బంగారం స్వాధీనం**






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో జరిగిన ఇంటి దొంగతనం కేసులో సరిపల్లి రాజు అలియాస్ వెంకటరాజుఅనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి సుమారు 33 కాసుల బంగారు ఆభరణాలు రూ.23.76 లక్షలు విలువైనవి. స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సరిపల్లి రాజు వెంకట రాజు గణపురం గ్రామానికి చెందిన వ్యక్తి. నిందితుడు సరిపల్లిరాజు చిలుపూరి వెంకట

- తరువాయి 2లో..

## మహిళల భద్రత, సైబర్ క్రైమ్,డ్రగ్స్‌పై

# అవగాహన కల్పించిన పోలీసులు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మహిళా ఎస్ఐ కాంతి ప్రియ సిబ్బందితో కలిసి నారాయణ కళాశాలలో విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ క్రైమ్,డ్రగ్స్, ర్యాగింగ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అత్యవసర సహాయనెంబర్ ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు వెంటనే 112లేదా 7993485111 (శక్తి) నెంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు. ఈ నెంబర్ ద్వారా తక్షణ సహాయం అందుబాటులో ఉంటుంది.శక్తి యాప్ ప్రతి మహిళా మొబైల్‌లో ఉండాలి. ఈ యాప్ ద్వారా అత్యవసర సమయంలో ఒకే క్లిక్ తో సహాయం కోరవచ్చు. లోకేషన్ ట్రాకింగ్,అలర్ట్, పోలీస్ సహాయం తక్షణం విమెన్ డ్రాప్ ఎట్ హోమ్ మహిళలకు రాత్రి 10 నుండి ఉదయం 5 వరకు విమెన్ డ్రాప్ వాహనం మన జిల్లాలో రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మహిళలకు హోమ్ డ్రాప్ వాహన సేవ అందుబాటులో ఉంది.రాత్రి సమయంలో ఎవరైనా ఒంటరి మహిళలు సురక్షితంగా ఇంటికి చేరేందుకుఈవాహనాన్ని వినియోగించు కోవచ్చు. సైబర్ మోసాలు – 1930 కి ఫిర్యాదు చేయండి. సైబర్ మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ క్రాంతి ప్రియ తెలిపారు.

## పంట కాలువలు కలుషితం చేస్తే తస్మాత్ జాగ్రత్త

మొదటిపేజి తరువాయి

నాకు పంపించడం జరిగిందని, వారికి రూ.3వేలఉ చొప్పున నగదు బహుమతి అందించడం జరిగిందనితెలిపారు. మురుగునీరు వెళ్లే మార్గం లేని చేపల చెరువులు, రొయ్యల చెరువుల రైతులు తక్షణమే మురుగునీరు వెళ్లేమార్గాన్ని చూపించకపోతే లైసెన్స్ రద్దుచేసిగట్టులను కొట్టేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ విధంగా ప్రతి విలేఖరి తమ పరిధిలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆక్వా రైతులనుతమదృష్టికి తీసుకురావాలని ప్రతి విలేఖరికి ఈవిధంగా నగదు బహుమతి ఇవ్వడం వలన ఆక్వా రైతులు పంట కాలువలలోకి వ్యర్థ జలాలను విడుదల చేసేందుకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ తోట ఫణి బాబు, వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు, యూనిట్‌ఇంచార్జ్ గురుగుబిల్లివెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 30 రోజుల్లో ఏలూరులో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

మొదటిపేజి తరువాయి

తప్పనిసరిగా మారాలన్నారు. నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి 30 రోజులు సమయం ఇస్తున్నానని, నగరంలో రోడ్లపై ఎక్కడా చెత్త కనపడకుండా సంపూర్ణ పారిశుద్ధ్యం స్పష్టంగా కనిపించాలని, 30 రోజులు అనంతరం పారిశుద్ధ్య విధుల ప్రగతిలో చివరి రెండు స్థానాలలో నిలిచిన వారిని తొలగించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో చెత్తఎక్కువగా వచ్చే కళ్యాణమండపాలు, మార్కెట్లు, హొటల్స్, రెస్టారెంట్లు, వాణిజ్య దుకాణాలు వాళ్ళు చెత్తను నగరపాలక సంస్థ వాహనాలకు అందించాలని కోరారు. నగరంలో వీధిదీపాలు వెలగడంలేదు, త్రాగునీరు రావడంలేదు,పారిశుద్ధ్యం సరిగా లేదని తనకు పలు ఫోన్ కాల్స్ వస్తున్నయని, పౌర సేవలపై ప్రజలు ఫిర్యాదు వ్యవస్థ ఏమైనా ఉందా అని మునిసిపల్ కమిషనర్ ని కలెక్టర్ ప్రశ్నించగా, 08812-232101 నెంబర్‌తో ప్రత్యేక ఫిర్యాదు నమోదు విభాగాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు. ఈ ఫోన్ నెంబర్ నగరంలోని ఏ ఒక్క పౌరుడికి తెలియదని,ఈ ఫోన్ వివరాలను నగరంలోని ప్రతీ కూడలిలోనూ, ప్రతీ వార్డ్ సచివాలయంలోనూ ప్రముఖంగా కనిపించేలా విస్తృత ప్రచారం చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. నగరంలో రోజుకు రెండుసార్లు చెత్తను శుభ్రం చేయాలని, పారిశుద్ధ్య పరిస్థితులపై తాను ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలిస్తానని, విధులలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, అదనపు కమీషనర్ చంద్రయ్య, డిప్యూటీ కమీషనర్ శివారెడ్డి,అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి.సురేఖ,మునిసిపల్ ఇంజనీర్ జి. సురేంద్రబాబు,టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, కార్యాలయ మేనేజర్ మూర్తి, రెవిన్యూ అధికారి నాగరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.


## ఈఎపిసెట్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల ప్రతిభ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈఎపిసెట్ 2025 ఫలితాల్లో భీమవరం తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు మెరిసిన ఫలితాలను సాధించడం గర్వకారణమని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.బైపిసి విభాగంలో విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎల్. స్వామి వెంకట సాయి రాష్ట్ర స్థాయిలో 63వ ర్యాంకు సాధించగా, యు.శరణ్య 253వ ర్యాంకు, ఎల్. కమలాకర్ 318వ ర్యాంకు, వి. దినేష్ సాయి 378వ ర్యాంకు, జి. శ్రీ లాన్య 450వ ర్యాంకు, పి. అర్జున్ 526వ ర్యాంకు, సి.హెచ్. మణి మాలీక 543వ ర్యాంకు, ఆర్. నత్య ప్రవీణ్ 598వ ర్యాంకు సాధించారు.ఎంపీసి విభాగంలో కూడా విద్యార్థులు మెరిశారు. కె. శివ 326వ ర్యాంకు, పి.జె. హర్ష వర్ధన్ 327వ ర్యాంకు, వి.ఎల్.ఎన్.కె. కార్తీక్ 402వ ర్యాంకు, జి.జి.ఎన్.ఎమ్.ఎన్. వెంకట్ 502వ ర్యాంకు, ఎమ్. దివ్య నరోజ 523వ ర్యాంకు, బి. హరిరామ్ 615వ ర్యాంకు, జి. అశ్విన్ 655వ ర్యాంకు, బి.వై.డి. మహేశ్ 691వ ర్యాంకు పొందారు.మొత్తం ఫలితాల్లో 500లోపు ర్యాంకులు పొందిన వారు 8 మంది, 1000లోపు 22 మంది, 2000లోపు 63 మంది, 5000లోపు 142 మంది, 10000లోపు 244 మంది, 15000లోపు 342 మంది, 20000లోపు 410 మంది విద్యార్థులు ఉన్నారు.సంస్థ డైరెక్టర్లు యన్. సాయిరాజు,పి.శ్రీనివాస వర్మ, జి.నతీష్ బాబు విద్యార్థులను, ఉపాధ్యాయులను హృదయపూర్వకంగా అభినందించారు.

## 13న నిర్వహించే యోగాంధ్రను విజయవంతం చేయాలి

### – సిఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో విద్యార్థినీ, విద్యార్థులచే యోగా



**ఏలూరు,మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 13వ తేదీన సుమారు 5వేల మంది విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లాస్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఈనెల 13వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై విద్యా, ఆయూష్, నగరపాలక సంస్థ, రెవిన్యూ, సంబంధిత శాఖలతో జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 6.30 గంటల నుంచి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించే సర్. సిఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో యోగాసనాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిటిజన్ రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఇంతవరకు 7,91,485 మంది పేర్లను నమోదు చేయడం జరిగిందన్నారు.జిల్లాస్థాయిలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు,ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఇఓ ఎం వెంకట లక్ష్మమ్మ, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన మంత్రి 'నిమ్మల'

మొదటిపేజి తరువాయి

మంత్రి నిమ్మల రామానాయుడుకు 13 మంది వినతిపత్రం సమర్పించారు. అధికారుల నిర్లక్ష్యంతో తమకు న్యాయం ఆలస్యం అవుతోందని బాధితులు వాపోయారు. పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి హామీఇచ్చారు.

## తల్లిని హత్య చేసిన కేసులో కుమారుడికి యావజ్జీవ శిక్ష

మొదటిపేజి తరువాయి

ముద్దాయి సర్వేపల్లి వెంకట్రావుకు జీవిత ఖైదు, 5వేల రూపాయల జరిమానా విధించారు.తండ్రి శంకర్ రావు.తాడిచర్ల గ్రామము కామవరపుకోట మండలంముద్దాయిపై నేరంరుజువు అయిన నేపథ్యంలో జీవిత ఖైదు శిక్ష,5వేల రూపాయలు జరిమాన న్యాయమూర్తి విధించారు.

**– నేరం జరిగిన విధానం** –2024 ఫిబ్రవారం 11వ తేది రాత్రి 7 గం.ల సమయంలో తాడిచర్ల గ్రామంలో కాపురం ఉంటున్న సర్వేపల్లి వెంకట్రావు తండ్రి శంకర్ రావు 48 సంవత్సరములు అనే అతను మద్యానికి బానిస అయ్యి డబ్బులు ఇవ్వమని అడిగి,ఆగ్రహంతో తల్లిని కొబ్బరి తురుమే పీట కత్తితో తలపై, ముఖంపై విచక్షణారహితంగాకొట్టగాఅక్కడకక్కడే కూలిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను కూతురు,అల్లుడు ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు వైద్యము కొరకు తీసుకొని వెళ్ళగా వైద్యం పొందుతూ అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యాధికారులు నిర్ధారణ చేసిన దానిపై అప్పటి ఎస్సై ఎం జయ బాబు కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్చార్జి సీఐ చింతలపూడి ఎం సుధాకర్ ఈ కేసులో దర్యాప్తును కొనసాగించి ముద్దాయిని అరెస్ట్ చేసి సదరు కేసులో చార్జ్ షీట్ పి.రాజేష్ కోర్టులో ఛార్జ్ సీటును ఫైల్ చేశారు. ఈ కేసులో వాదో పవాదాలను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆచంట వెంకటేశ్వరరావువాదనలు వినిపించిగా న్యాయమూర్తి ముద్దాయికి శిక్ష విధించారు.ఈ కేసులో సాక్షులను కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఆధ్వర్యము లో హెడ్ కానిస్టేబుల్ 850 టి.రవి కుమార్,జంగారెడ్డి గూడెం సిఐ , వి కృష్ణ బాబు ,ఎస్ఐ పి.చెన్నారావు,హెడ్ కానిస్టేబుల్ 1876 ఎస్ కే రఫీ సకాలంలో సాక్షులను న్యాయస్థానం వారి వద్ద ప్రవేశపెట్టి సాక్ష్యం ఇప్పించిన నేపథ్యంలో ముద్దాయిలకు శిక్షవిధించినట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు.పై కేసులో ముద్దాయికిశిక్ష విధించడం లో ప్రతిభకనపరిచిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## యజమాని ఇంటికి కన్నం వేసిన నిందితుడి అరెస్టు ..

మొదటిపేజి తరువాయి

రామరాజు అలియాస్‌వెంకన్న బాబు రొయ్యల చెరువులో పని చేసేవాడు. పేకాట, మద్యం, క్రికెట్ బెట్టింగ్ వంటి దురలవాట్లు ఉండటం, జీతం సరిపోకపోవడంతో యజమాని ఇంట్లో దొంగతనం చేయాలని పథకం వేశాడు.మే నెలలో యజమాని హైదరాబాద్ వెళ్లినప్పుడు, జూన్ మొదటి వారంలో రాత్రిపూట ఇంటి వెనుక తలుపు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బెడ్‌రూమ్‌లోని చెక్క బీరువాలో ఉన్న బంగారు వస్తువులను దొంగిలించాడు. దొంగిలించిన బంగారాన్ని భీమవరంలో అమ్మడానికి వెళ్తుండగా, మంగళవారంసరిపల్లి గ్రామం,సిపిఎఫ్ ఫ్యాక్టరీ వద్ద నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దొంగిలించిన మొత్తం 262.780 గ్రాముల సుమారు 33 కాసులు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.వీటిలో నెక్లెస్, చైన్,గాజులు, ఉంగరం, చంద్ర హారం, నల్లపూసల తాడు, హారం వంటివి ఉన్నాయి.ఏలూరు డిఎస్పీడి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో నిడమర్రు సి.ఐ.ఎం.వి సుభాష్, గణపవరం సబ్–ఇన్స్పెక్టర్ ఎ .మణి కుమార్ తమ సిబ్బందితో (హెచ్ సి –1835,ఎయుజి శంకర్,పిసి 2516డి. శివాజీ, హోంగార్డు 852, పి.జగపతి బాబు కలిసి నిందితుడిని పట్టుకుని, చోరీ సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ చూపారు. వారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## జిల్లా స్థాయి యోగా పోటీలు విజయవంతం చేయాలి

మొదటిపేజి తరువాయి

జడ్జీలుగా వ్యవహరించి జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని విజేతలుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారుతదుపరిరాష్ట్రస్థాయికివెళతారని ఆమె తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలి

## డాక్టర్ రాజ్యలక్ష్మి



**నర్సాపురం,మేజర్ న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరిజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి డిమాండ్ చేశారు. మంగళవారం నరసాపురంలో ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి, బడుగు బలహీన వర్గాలు అధికంగా ఉన్న ప్రాంతం అమరావతి, నవ్యాంధ్ర ప్రజా రాజధాని అమరావతి ఇంతటి పవిత్రమైన ప్రముఖమైన అమరావతి పై సాక్షి ఛానల్లో జగన్ ప్రమేయం లేకుండా నీచాతి నీచమైన దుష్ప్రచారం, దాడి చేయడం జరుగదన్నారు. అమరావతి పై దుష్ప్రచార దాడి చేయించి నందుకు, మహిళల శీల హననం చేయించినందుకు జగన్ వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, బడుగుబలహీన వర్గాలకు,ఆధ్యాత్మిక వాదులకు వీరందరికీ జగన్ క్షమాపణ చెప్పాలని డా.రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. సకల శాఖారెడ్డి మహిళలు రాక్షసులు, పిశాచులు, సంకరజాతి వారని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద దాడి అని భవిష్యత్తులో వీరందరూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది హెచ్చరించారు.

## రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో, పవర్ పేట రైల్వే స్టేషన్ దాటిన తర్వాత సుమారు 35-40 సం. ల వయస్సు కలిగిన పురుషుడు రైలు బండి నుంచి జారిపడి మృతి చెందాడు. మృతుని ఎత్తు సుమారుగా 5.5,నల్లని జుట్టు,నల్లని గెడ్డం, చామన ఛాయ, సామాన్య దేహాదారుఢ్యం.మృతుడు సిమెంట్ రంగు పూల డిజైన్‌తో కూడిన తెలుపు పొడవు చేతుల చొక్కా,బిస్కెట్ రంగు ప్యాంటు,నీలం రంగు అండర్ వేర్ కలిగి ఉన్నాడు. మృతుని తాలూకా ఎవరూ లేని కారణంగా మృత దేహంను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు భద్రపరిచటమైనది. ఏలూరు రైల్వే ఎస్ఐ పి. సైమన్ 9988219559 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బాల,బాలికల రక్షణ,విద్య,ఆహార విషయాల్లో తగు జాగ్రత్తలు

**- జిల్లా న్యాయ సేవాధికారి రత్నప్రసాద్**



**ఏలూరు,మేజర్ న్యూస్** : రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ స్థానిక విద్యానగర్ లోని శిశు గృహాన్ని సందర్శించారు. శిశు గృహంలోని బాల,బాలికల ఆరోగ్య విషయాలను అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాల, బాలికల రక్షణ, ఆహార విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాల,బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది,ఉన్నత శిఖరాలకు చేరేలా స్వంత బిడ్డల్లా చూసుకోవాలని ఆదేశించారు.రికార్డులు, సిబ్బంది హాజరు పట్టిలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శిశు గృహ మేనేజరు కె.భార్గవి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యుక్త వయసులైన బాలికలు కుటుంబాలకు అండగా నిలవాలి



**భీమడోలు,మేజర్ న్యూస్** : విద్య ఆధారంగా యుక్త వయసులైన బాలికలు స్వయం ఉపాధి, లేదా ఉద్యోగ సాధనకు కృషి చేయాలని, కుటుంబాలకు అండగా నిలవాలని మండల పరిషత్ అభ్యర్థి అధికారి పద్మావతి దేవి కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కిశోరి వికాసం 2.0. ముగింపు కార్యక్రమం మంగళవారం గుండుగొలను అంగన్వాడి కేంద్రం నెంబర్-23 వేదికగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త బి రాజామణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గుండుగొలను సెక్టార్ పర్యవేక్షకులు ఎం. కవిత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తో పాటు, కూటమి నాయకులు కొండబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి తనూజ, బాలల సంరక్షణ కార్యాలయ అధికారి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, సెల్ఫోన్ వినియోగం వల్ల కలిగే మంచి ,చెడు అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో సుమారు వందమంది వరకు యుక్త వయష్కులైన బాలికలు పాల్గొన్నారు.

# 'గూడెం'లో కూటమి నాయకుల నిరసన ర్యాలీ





తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : గత కొన్ని రోజులుగా సాక్షి ఛానెల్, వైయస్సార్ సిపి నాయకులు అమరావతి ప్రాంత మహిళలపై మాట్లాడిన మాటలను ఖండిస్తూ కూటమి నాయకులు తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర భవన నిర్మాణ,ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల (బాబ్జి) మల్లికార్జునరావు, జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ పాల్గొన్నారు. స్థానిక తాలూకా ఆఫీస్ సెంటర్ నుండి పోలీస్ ఐలాండ్ వరకు ర్యాలీగా వచ్చి కొమ్మినేని శ్రీనివాసరావుతో, ఎనలిస్టు కృష్ణంరాజును, సజ్జల రామకృష్ణారెడ్డిని, కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి, సాక్షి ఛానల్ అధినేత భారతి రెడ్డి బయటకు వచ్చి ఈ రాష్ట్ర మహిళామణులు మన ఆడపడుచులందరికి క్షమాపణ చెప్పి తీరాలని కోరుతూ సాక్షి ఛానల్ సిబ్బందిని వారు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పి శాశ్వతంగా సాక్షిఛానల్‌ని, దినపత్రికలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ దినపత్రికలను తగలబెట్టారు.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్య



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో స్థానిక రాజుగూడెం సచివాలయం నందు కిశోర వికాసం సమ్మర్ క్లాస్ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.సుజాత, ఏఎన్ఎం కే.వాసుదేవి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు, కిశోర బాలికలు పిల్లలతల్లులు హాజరయ్యారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు ఆడపిల్లలకు వివాహాలు చేయరాదని ఆంధ్రప్రదేశ్ ను బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దే బాధ్యత మనందరి మీద ఉందని బాల బాలికలందరినీ చదివించాలని తెలియజేశారు. ఏఎన్ఎం మాట్లాడుతూ బాల బాలికలందరూ మంచి ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ చేశారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలని, ఆటపాటలతో నాణ్యమైన విద్య అంగన్వాడీ కేంద్రాల్లో నేర్పించబడుతుంది అన్నారు.

## ఉపాధి హామి పనులు పరిశీలించిన పంచాయతి రాజ్ కమిషనర్ కృష్ణ తేజ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** అగిరిపల్లి మండలంలో పలు గ్రామాల్లో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ పనులు ఫీల్డ్ లో పంచాయతి రాజ్ కమీషనర్,రూరల్ డవలప్ మెంట్ మైలవరపు కృష్ణతేజ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎం.జి.ఎన్. ఆర్. జి.ఎస్ పనులు హార్టికల్చర్ (మామిడి,గులాబీ తోట) పశువులు తొట్టి, పశువుల షెడ్, శానిటేషన్,ఎస్ డబల్యూపిసి షెడ్‌లకు వేతనం ఎక్కువగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా సుబ్బారావు, డిపిఓ కె.అనురాధ, ఎంపీడీఓ పి.భార్గవి సీఈఓ ,జిల్లా కృష్ణా, అడ్ ఏ పి డి నూజవిడు,డిఎల్ పిఓ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అశోక్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు ఆర్ఆర్ పేట సెక్షన్ పరిధిలో ఉన్న 33/11కెవి అశోక్‌నగర్ సబ్ స్టేషన్‌లో 11 కెవి ఆర్టిసి ఫీడరు మరమత్తుల నిమిత్తం ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో వున్న నరసింహారావుపేట ప్రాంతాలకూ విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు సహకరించాలని అయన కోరారు.

### బండి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న చైర్ పర్సన్ దంపతులు



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ బండి ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు బర్రె శ్రీ వెంకటరమణ, జయరాజు పాల్గొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చైర్ పర్సన్ తెలిపారు.

# రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు

## - హెూం మంత్రి రాజీనామా చేయాలి

## : వైసిపి నేత గూడూరు ఉమాబాల



పాలకొల్లు,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలు,విద్యార్థులపైన,అత్యాచారాలు జరుగుతున్న తీరును నిరసిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పూలపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి వినతి పత్రం ఇచ్చి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల మాట్లాడుతూ మహిళాలకు రక్షణ కల్పించ లేని కూటమి ప్రభుత్వం వెంటనే గద్దెదిగాలని,ఒక మహిళ ఈ రాష్ట్రానికి హెూం మంత్రీ అయ్యి ఉండి రాష్ట్రంలో మహిళలపై దాడులు, మానభంగాలు అరికట్టలేని మంత్రి వంగలపూడి అనిత వెంటనే బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాక లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది అని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకట్రమణ,వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కర్రా జయ సుచరిత,ఉండి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బందెల ప్రమీల,నరసాపురం 29వ వార్డు కౌన్సిలర్ సిర్ర కాంతమ్మ, వైసిపి నర్సాపురం పట్టణ మహిళా అధ్యక్షురాలు కాగితపు సత్యవాణి, నర్సాపురం నాలుగో వార్డ్ కౌన్సిలర్ మల్లాడి దుర్గ, వైసిపి రాష్ట్ర మహిళ నాయకురాలు మద్దా చంద్రకళ, తదితరరులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం






ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జూన్ 21 యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం నుండి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వరకు యోగ సాధన పై అవగాహన ర్యాలీ,మానవహారం నిర్వహించారు. ఎంపీడీవో పివివి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉంది. దానికి యోగ సాధన ఒక చక్కని మార్గం,ఆనందానికి ఆధారం. నిత్యం ఒకే సమయానికి యోగ సాధన చేయడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల ఫలితాలు కచ్చితంగా ఉంటాయి అని చెప్పారు. ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చును. ముఖ్యంగా సయాటికా, షుగరు, స్పాండిలైటిస్ ,అజీర్తి , వెన్ను నొప్పి,గ్యాస్ ,అధిక రక్తపోటు గుండె దడ వంటి శారీరక అనారోగ్య సమస్యలే కాకుండా మానసిక ఒత్తిడి ,ఆందోళన, భయం వంటి మానసిక సమస్యలు చాలావరకు యోగా చేయడం ద్వారా తగ్గించుకోవచ్చు అని అన్నారు. ఎమ్మార్వో జె బి సుబ్బారావు మాట్లాడుతూ నిత్య యోగంబి నిత్య ఆరోగ్యం,యోగ సాధన వల్ల వయసు రీత్యా వచ్చే ఎన్నో అనారోగ్య సమస్యలు ఎముకలు గుల్లబారటం ,రక్తహీనత, మోకాలి నొప్పులు, మతిమరుపు ,వంటి ఎన్నో సమస్యలకు యోగ సాధన ఒక చక్కని పరిష్కార మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రావు, సూపరింటెండెంట్ వెంకట్రావు, గ్రామ సర్పంచి కుంటం స్వర్ణలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ మేరీ, జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్, మండల సిబ్బంది, పంచాయితీ సెక్రెటరీ జిటి శ్రీనివాస్, ద్వారకాతిరుమల 1,2 సచివాలయ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఇతర సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# తీరనున్న గిరిజనుల దశాబ్దాల తాగునీటి కష్టాలు

## - రూ.29.7 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం

## : ఎమ్మెల్యే బాలరాజు వెల్లడి



జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ : దశాబ్దాలుగా స్వచ్ఛమైన త్రాగునీరు లేక అల్లాడుతున్న గిరిజన గ్రామానికి నూతన ట్యాంక్ నిర్మాణంతో తాగునీటి కష్టాలు తీరనున్నాయని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలం లోని రాచన్నగూడెం పంచాయతీ జిల్లెల్లగూడెం గిరిజన గ్రామంలో పర్యటించి 29.7లక్షల వ్యయంతో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి జనసేన జిల్లా అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్‌తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పర్యటించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గ్రామస్తులందరినీ ఆప్యాయంగా వారి భాషలో పలకరిస్తూ వీధి వీధినా తిరిగారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే వచ్చి తమ కష్టసుఖాలను అడిగి తెలుసుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని గిరిజనులు పేర్కొంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ గ్రామస్తుల కోరిక మేరకు ఆర్.డబ్ల్యూ. ఎస్ జల జీవన్ మిషన్ లో భాగంగా గ్రామానికి రూ 29.7 లక్షల వ్యయం తో నూతన మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే బాలరాజు శంకు స్థాపన చేసి, కొబ్బరి కాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో 20ఏళ్ల నుండి రామాలయం నిర్మాణానికి నోచుకోవడం లేదని నూతన ఆలయ నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే బాలరాజును కోరగా స్పందించిన ఆయన రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జల జీవన్ మిషన్ లో భాగంగా నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తవగానే ప్రతి ఇంటికి కులాయి కలక్షన్ ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,రాచన్నగూడెం సర్పంచ్ సున్నం వరలక్ష్మి,కూటమి నాయకులు కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, బండారు అనిల్.గుజ్జు ప్రసాద్ ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్, అధికారులు నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ మండలం వడలి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలందరూ సంతోషకరమైన, ఆరోగ్యమైన జీవితాన్ని మనం అలవర్చుకోవాలని,భారతదేశం యావత్ ప్రపంచానికే అందించిన మహోద్భుతమైన ఆరోగ్యవరం యోగా అని తెలిపారు. గ్రామ టిడిపి అధ్యక్షులు ఉప్పలపాటి చంటి మాట్లాడుతూ యోగా అనేది సర్వ మానవాళికి సంబంధించినదని,మత కుల బేధాభిప్రాయాలు ఏమి లేకుండా ప్రతి ఒక్కరూ దీని ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది ఆయు ప్రమాణాలను పెంచుకోవాలని, విద్యార్థులు వివిధ ఉద్యోగాలు చేసేవారు తమ ఒత్తిడిని తగ్గించుకొని తమ జీవిత లక్ష్యాలను యోగా చేయడం ద్వారా సాధించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ,ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మండల పరిషత్తు ఉపాధ్యక్షులు గొల్లపల్లి జన్మదిన వేడుకలు



**యలమంచిలి,మేజర్ న్యూస్:** యలమంచిలి మండల పరిషత్తు ఉపాధ్యక్షులు, వైసిపి నేత గొల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు బుధవారం కనక్కాయలంక ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు(గోపీ ) మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ,యలమంచిలి మండల వైసిపి అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు తదితర వైసిపి నేతలు చరవాణిలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.కె.లంక సర్పంచ్ డాక్టర్ మద్దా శ్రీనివాసరావు,గంపర్రు ఎంపీటీసీ కంబాల సత్య శ్రీ, మాజీ సొసైటీ అధ్యక్షులు బొంతు కర్ణారెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా హరికుమార్,జి ఏసుబాబు,బదరయ్య, పులి కాశీ, కుసుమ కిరణ్ కుమార్, ఎన్నా బత్తుల సుధీర్, పులి సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్‌గా కొవ్వాసు జగదీశ్వరి




**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్‌గా కొవ్వాసు జగదీశ్వరి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు జగదీశ్వర్‌ని అభినందించారు. ఆమె మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చేది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. జండా మోసిన ప్రతి కార్యకర్త నాయకుడయ్యేది తెలుగుదేశం పార్టీలోనని ఆమె చెప్పారు. కార్యకర్తలే పార్టీకి వెన్నుముకని అటువంటి కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ గుర్తుపెట్టుకుంటుందన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని దానికి తానే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి తనకు డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన జగదీశ్వర్‌ని తెలుగుదేశం పార్టీ నాయకులు మోజేష్ ముసలయ్య తదితరులు అభినందించారు.

# యోగాతో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స

## : గురువు 'కరిబండి '





**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా పాత్రికేయులకు ఆరా ఫౌండేషన్ యోగా గురువు యోగా ప్రోటోకాల్ సాధన చేయించారు. సత్యవతి నగర్ ఉమర్ అలీషా విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠంలో పలువురు పాత్రికేయులతో పాటు సుమారు 60 మంది పుర ప్రముఖులు పాల్గొన్నారు. యోగాతో ఆరోగ్యం ఉందని తెలియజేస్తూ వివిధ ఆసనాలు, సూర్య నమస్కారాలు, వాటి విశిష్టతలు అందరికీ తెలియజేసేలా యోగ గురువు కరిబండి రామకృష్ణ తెలియజేశారు. దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స ఒక యోగాలోనే ఉందని అటువంటి యోగాన్ని సరైన గురువు సంరక్షణలో ప్రతి ఒక్కరు యోగా చేసినట్లయితే అదే నిజమైన వ్యాధికి చికిత్స అవుతుందని తెలియజేశారు. తదనంతరం పాత్రికేయులకు వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం పాత్రికేయులు అందిస్తున్న విధంగానే ఒక కేజీ గ్లూకోస్ డబ్బాలను అపర్ణ ప్రసాద్ అందించారు. సమాజానికి మేలు చేసే వారి ఆరోగ్యం బాగుండాలి అనే దృఢ సంకల్పంతో ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. ఆరా ఫౌండేషన్ ద్వారా భోగవిల్లి రాజేశ్వరరావు, ప్రసాదు, లక్ష్మీనారాయణ,నున్న నాగేశ్వరరావు,రాంబాబు, సూరిబాబు,రామాంజనేయులు,వెలగల రాఘవ, సుజాత, సుభద్ర, రేణుక మొదలైన వారు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా

## - చెక్ అందించిన ఎమ్మెల్యే డా.కామినేని



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన బుసనబోయిన సత్యనారాయణ (తండ్రి) భద్రాచలం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతనికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటం వలన ప్రమాద బీమా ద్వారా మంజూరైనా రూ. 5లక్షలు చెక్కును బుసనబోయిన సత్యనారాయణ సతీమణిబుసనబోయిన ధనలక్ష్మికి,వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ఇలాంటి ప్రమాద బీమాల వల్ల మనిషి మరణించిన వారి కుటుంబ సభ్యులకు భరోసాగా ఉంటాయి అన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త సంతోషంగా ఉండాలని సభ్యత్వంతో పాటు ఈ ప్రమాద బీమా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు,ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కిశోర శిక్షణ శిబిరం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం 18వ వార్డు తాళ్లముదునూరు మాగంటి అన్నపూర్ణ గర్ల్స్ హైస్కూల్లో కిశోర వికాసం వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపి ఇంచార్జి భాస్కర్ రెడ్డి, మహిళ పోలీస్ గౌసియా బేగం పాల్గొన్నారు. విద్యార్థులతో సైకిల్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంచార్జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది అని పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారని, అందువల్లబాల్య వివాహాలు చేయకపోవడం మంచిదని ఆయన తెలిపారు. మహిళా పోలీస్ గౌసియా బేగం మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలను ప్రోత్సహించ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చంద్రమ్మ,శారద, సునీత, నీలకంటేశ్వరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి



**వేలేరుపాడు, మేజర్‌న్యూస్ :** సన్న చిన్నకారు రైతులు, పేదలు,పోలవరంనిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిట్టా ప్రసాద్,మండల కార్యదర్శి మడివి కామయ్య ఆరోపించారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సమస్యలపై ధర్నా నిర్వహించి తహసీల్దార్ సత్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఎస్సి, ఎస్టి,మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను నిర్మూలించాలని కోరారు.గోదావరి వరదల సమయంలో ప్రతీ సంవత్సరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు.సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సభ్యులు యండి మునీర్,కారం దారయ్య, బాడిస రాము,పిట్టా వీరయ్య,బంధం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మంత్రి 'వట్టి' జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ మంత్రి,ఉంగుటూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వట్టి వసంత కుమార్ జయంతి కార్యక్రమాలను ఆయన అభిమానులుమండలంలో మంగళ వారం నిర్వహించారు. దీనిలో భాగంగా భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం,పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ఇన్ పేషెంట్లకు పండ్లు,పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఆవరణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో వర్దినీడి సత్యసాయి, కె.లక్ష్మణ్, భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులు డాక్టర్ రఫీ,పాల్గొన్నారు.

# విజయవంతమైన సిపిఐ మండల మహాసభ





**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** సీపీఐ పెంటపాడు మండలం మహాసభ పెంటపాడులో ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు హాజరైనారు. సమస్యల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయాలు, ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వాల వైఖరి, ఇళ్ల స్థలాల, పేద కూలీల సమస్యల పట్ల ప్రభుత్వ పనితీరు తదితర అంశాలు పై మాట్లాడారు. మామిడిశెట్టి సత్యవతి అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో పెంటపాడు సిపిఐ కార్యదర్శి కలింగ లక్ష్మణరావు, రైతుసంఘం నాయకులు బండారు శ్రీనివాస్,దిద్దే నాగేశ్వరావు,ఉయ్యూరు సత్యనారాయణ,పెద్ద ఎత్తున పార్టీ సభ్యులు ప్రజా సంఘ నాయకులు సభ్యులు హాజరైనారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి : బికెఎంయు






**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్:** వ్యవసాయ కార్మికులకు కేంద్రం సమగ్ర చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారంకోరుతూ ద్వారకాతిరుమల తాహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మహాలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా ఉద్దేశించి బికెఎంయు ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాలయేసు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని దేశ వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం అన్ని తాహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు కనీస వేతనం 700 రూపాయలు ఇవ్వాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బికెఎంయు నాయకులు యడ్లపల్లి రమేష్, పెండ్లిభూషణం,గుదే ఆశీర్వాదం, యడ్లపల్లి శ్రీనివాసరావు, నల్లంటి భద్రమ్మ, కొప్పుల రామకృష్ణ, యు.దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాసనాల జిల్లా పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన భవిష్య



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర జిల్లా స్థాయి పోటీలలో ఇరగవరం మండలం తూర్పు విప్పారుకి చెందిన దండమూరి భవిష్య ద్వితీయ స్థానం సాధించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. 10నుండి 18సంవత్స రాల విభాగంలో యోగాసనాల్లో ద్వితీయ స్థానం సూర్యనమస్కారాల్లో తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యినట్లు చెప్పారు. దండమూరి రామకృష్ణ కుమార్తె తూర్పువిప్పార్రు ఉన్నత పాఠశాల్లో చదువుతున్నట్లు చెప్పారు. జిల్లా యోగ పోటీలలో విశేషప్రతిభ కనబర్చిన చిన్నారి భవిష్యను తణుకు శాసనసభ్యులు అరిమిల్లి రాధకృష్ణ, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# అరటి,మినుము,పెసర,వరి పంటల్లో యాజమాన్య పద్ధతులు

## - రామన్నగూడెంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం లో భాగంగా ముందస్తు ఖరీఫ్ కార్యక్రమం కె.వి.కె విస్తరణ అధికారి డాక్టర్.వి దీప్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు అరటి, మినుము, పెసర,వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి, భూసార,ఆకు పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు.

సేంద్రియ వ్యవసాయ విధానాలు సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. రైతులు కృషి విజ్ఞాన కేంద్రం సేవలను వినియోగించు కోవాలని అలాగే కె.వి.కె గ్రామీణ యువతకి నిర్వహించే స్వయంఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గేదెల పరిశోధనా సంస్థ అధిపతి డా కె.ఆనందరావు పశు గ్రాస రకాలు గురించి, పాల ఉత్పత్తి పెరగడానికి సూచనలు, గేదెల పెంపకంలో మెళకువలు, టీకాల వేయుట గురించి వివరించి,రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో పెదవేగి ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ నుండి డా ఆర్‌పి ప్రేమలత, గ్రామ సహాయ అధికారి నాగరాజు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. అనంతరం డ్రోన్ ప్రదర్శనను కొబ్బరి, జామ పంటలలో ఇఫ్కో వారి సహకారంతో జరిగింది.

# నేటి నుండి ఒక్క పూటే తాగునీరు



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** నర్సాపురం - నిడదవోలు ప్రధాన కాలువలో మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా కాలువలకు నీరు విడుదల చేసేందుకు ఆలస్యం అవుతుంది. పట్టణములోని కుళాయి చెరువులో ఉన్న నీటి ని కాలువలకు నీరు విడుదల చేసే వరకు వినియోగించవలసి ఉన్నది. కావున బుధవారం నుండి ఉదయం పూట మాత్రమే తాగునీరు విడుదల చేసేదరు. పట్టణ ప్రజలు గమనించి నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య కోరారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడిఓ శ్రీనివాస్





ఇరగవరం,మేజర్ న్యూస్ : మహిళా భివృద్ధికి ప్రభు త్వం ప్రవేశపెట్టిన పథ కాలను సద్విని యోగం చేసుకో వాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు.బి.సి కార్పొరేషన్ ద్వారా మే 25నుండి ముడునెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సి. టెక్నాలజీ జిల్లా సమన్వయధికారిణి పులి శ్రావణి మాట్లాడుతూ తణుకు నియోజక వర్గంలో ఇరగవరం, తణుకు, వేల్పూరు, అత్తిలి మండలంలో మొత్తం 650మంది మహిళలకు ఉపాధి శిక్షణ ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. మండలానికి రెండు బ్యాచ్లుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మొదటి బ్యాచ్ ఉదయం 9గంటలనుండి 2గంటలవరకు రెండో బ్యాచ్ 2నుండి 5గంటలవరకు శిక్షతరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇరగవరం బ్యాచ్ నందు 80మంది మహిళలు శిక్షణపొందుతున్నట్లు తెలిపారు.

# జిల్లా పరిషత్‌లో క్యాడర్ వారీగా బదిలీలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 2025 సంవత్సరానికి ఉమ్మడి జిల్లా పరిషత్, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పరిధిలో పనిచేస్తున్న జిల్లా పరిషత్ సిబ్బంది బదిలీలను క్యాడర్ వారీగా నిర్వహించడమైనది. ఈ బదిలీలు అర్హత ప్రమాణాలు,పరిపాలనా అవసరాల మేరకు చేపట్టబడ్డాయి. ఈ మేరకు క్యాడర్ వారీగా బదిలీట్కన పోస్టుల వివరణ ఈ క్రింద ఇవ్వబడినది: ఎంపిడిఓ- 1,అకౌంట్స్ అధికారులు (ఎఓ)-9సీనియర్అసిస్టెంట్లు - 19,జూనియర్ అసిస్టెంట్లు -31,టైపిస్టులు - 5,రికార్డ్ అసిస్టెంట్లు - 30,లైబ్రరీ,ల్యాబ్ అసిస్టెంట్లు - 12,ఆఫీస్ సబార్డినేట్లు - 5ఈ బదిలీల ప్రక్రియ పారదర్శకంగా,సుదీర్ఘకాలంగా ఒకే స్థలంలో కొనసాగుతున్న ఉద్యోగులసేవలను మరొకచోట వినియోగించుకునే ఉద్దేశ్యంతో నిర్వహించబడినది. సంబంధిత అధికారులు తగిన సమయానికి బాధ్యతలు అప్పగించి, కొత్త విధుల్లో చేరవలసిందిగా ఆదేశించారు. జెడ్‌పి ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఉద్యోగులకు బదిలీ ఉత్తర్వులు అందజేసారు ,ఈ కార్యక్రమం లో జెడ్‌పి సిఇఓ కె.భీమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి నేత సింహాచలం పుట్టినరోజు వేడుకలు

**ఉండి,మేజర్‌న్యూస్ :** ఎన్‌ఆర్‌పి అగ్రహారం గ్రామ మాజీ సర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుకోలు సింహాచలం జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం శ్రేయో భిలాషులు, అభిమానులు నడుమ వైభవంగా జరిగింది.ఎన్‌ఆర్‌పి అగ్రహారంలో మిత్రులు శ్రేయో భిలాషులు నడుమ కేక్ కట్ చేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని అభిమానులు శ్రేయో భిలాషులు ఎంతో వైభవంగా తన జన్మదిన వేడుకలను నిర్వహించి వారి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంతమంది అభిమానుల నడుమ నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారన్నారు. ఎల్లప్పుడూ అందరి ఆదరాభిమానాలు నాపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రణస్థుల మహంకాళి ,గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, ఇల్లాపు అప్పాజీ, మజ్జి కృష్ణ ప్రసాద్, ముగ్గళ్ళ సత్యనారాయణ, బైరెడ్డి గణపతి, డాక్టర్ ఐజాక్, బురిడి సురేష్ బాబు, ఈతకోట యాకోబు రాజు పాల్గొన్నారు.



# ఘనంగా కిషోర వికాస్ 2.0 ముగింపు కార్యక్రమం



**ద్వారకా తిరుమల,మేజర్‌న్యూస్:** కిషోర్ వికాస్ 2.0 ముగింపు కార్యక్రమాన్ని మండలంలోని నారాయణపురం పంచాయతీ పి. కన్నాపురం గ్రామంలో కిషోర్ బాలికలతో యోగ పై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు యోగా చేద్దాం ఆరోగ్యంగా ఉందామంటూ నినాదాలు చేశారు.బాలికల యోగా ఆసనాలు చేశారు.ఐసిటిఎస్ సూపర్వైజర్ కె.మణి పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ యోగచేసిఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని ఆమె సూచించారు.ఈక్రమంలోఎంఎల్‌హెచ్.వి అక్షయ్, జిఎంఎస్‌కె సోనియా,అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి బాధితులకు చెప్పులు పంపిణీ



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** మండలంలో పలుగ్రామాల్లో పైలేరియా,కుష్టు వ్యాధి బాధితులకు కిట్స్ పంపిణి చేసినట్లు మండల ఆరోగ్యాధికారి కాంతి రెడ్డి చెప్పారు. ఇరగవరంలో కుష్టు వ్యాధి ,గ్రస్తులకు గ్రామ సర్పంచ్ కంకిపాటి శ్రీనువాస్ పంపిణి చేసినట్లు చెప్పారు. పైలేరియా కిట్ పంపిణి చేసి వాటి ఉపయోగించడం వ్యాధి గ్రాస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితరఅంశాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు.

# యోగా ప్రతి ఒక్కరు జీవన విధానంగా అలవర్చుకోవాలి

## - జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్,జెసి ధాత్రిరెడ్డి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** యోగా ఆసనాలు ఒక జీవన శైలి,ప్రతి ఒక్కరు విధానంగా అలవర్చుకోవాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో మంగళవారం యోగంధ్రా అభ్యాసన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలోసందడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీధాత్రిరెడ్డి జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిషోర్,అర్డీఓ ఎం.వి .రమణ, ఐటీడీఏ పీఓ కె.రాములు నాయక్ పలువురు ప్రజా ప్రతినిధుల ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ పర్యాటక కేంద్రం ప్రాంతంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపు కోవడం వలన అంతర్జాతీయ గుర్తింపు మంచి స్ఫూర్తి కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఏలూరుజిల్లాలో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతు న్నాయన్నారు.ఈనెల18న కామవరపుకోట మండలం జీలకర్రగూడెం గుంటుపల్లి బౌద్ధ రామాలయంవద్ద ఉదయం యోగాసనాల కార్యక్రమం జరుగుతుందన్నారు. జూన్ 21న ఏలూరులో జరిగే యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జెసి ధాత్రిరెడ్డి కోరారు.జిల్లాఎస్పీ ప్రతాప్‌శివ కిషోర్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితానికి అమ్మతోడు ఎంత అవసరమో యోగా ఆసనాలు అంతే ముఖ్యమని అన్నారు.మనతోపాటుమరో ముగ్గురిని యోగా అభ్యాసన కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ స్లీవా జోజి,ఎంపీడీఓ కెఆర్‌ఎస్ కృష్ణ ప్రసాద్, జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ కె.వెంకట రమణ ఆలయ కార్యనిర్వాహణా ధికారిణి ఆర్‌వి చందన ఏర్పాట్లు చేశారు.

# 5 నుండి 3వ కాంటూరుకు కుదించి కొల్లేరుకు శాశ్వత పరిష్కారం

– పర్యావరణంతో పాటు ప్రజల ఉపాధిని కాపాడాలి

– సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్** : కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించి కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, పర్యావరణంతో పాటు కొల్లేరు ప్రజల ఉపాధిని కాపాడాలని, కొల్లేరు ప్రజలకు నష్టం కల్గించే ఎకోసెన్సిటివ్ జోన్ను ఉపసంహరించుకోవాలని, కొల్లేరు ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు.మంగళవారం ఏలూరు ఉద్దరాజు రామం భవనంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన కొల్లేరు ప్రజల సమస్యల పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్., కొల్లేరు గ్రామాల అభివృద్ధి సంఘం అధ్యక్షులు చాగంటి సంజయ్, కొల్లేరు ప్రాంత మహిళా నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, కొల్లేరు రైతు సంఘం నాయకులు నంబూరి శివాజీ రాజు,సంబూరి వెంకట రామరాజు (తాడినాడ బాబు), ప్రముఖ సామాజికవేత్త ఆర్.మణిసింగ్,కొల్లేరు గ్రామాల అభివృద్ధి సంఘం నాయకులు పల్లెం ప్రసాద్, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు సాలి రాజశేఖర్, మాజీ ఎం.పి.పి.మోరు సుబ్బరావు,కొల్లేరు ప్రాంత నాయకులు మండల కొండలరావు, దళిత బహుజన నాయకులు నేతల రమేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ తదితరులు ప్రసంగించారు.కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదిస్తామన్న పాలకుల హామీలు అమలు కాలేదన్నారు. కొల్లేరులో 46 బెడ్ గ్రామాలు, 74 బెల్ట్ గ్రామాలలో మూడు లక్షల మంది మత్స్యకారులు, దళితులు ఉన్నారని చెప్పారు. 2006లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో ఐదో కాంటూరు లోపల ఉన్న వేలాది ఎకరాలను చెరువులన్నింటినీ ధ్వంసం చేసి లక్షలాదిమంది కొల్లేరు ప్రజల జీవనాన్ని నాశనం చేశారని విమర్శించారు. 5వ కాంటూరు పరిధిలో 77,138 ఎకరాల చెరువులు ధ్వంసం పేరుతో 86వేల ఎకరాలను, ఇందులో 7100 ఎకరాలను సొసైటీ చెరువులు, 14,800 ఎకరాలలో జిరాయితీ భూముల చెరువులను ధ్వంసం చేశారని గుర్తు చేశారు.ఈ సమావేశంలో ఎ.పి.చేతివృత్తిదార్ల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు, కొల్లేరు ప్రాంత నాయకులు తాతపూడి రాంచంద్, ఎం.శివప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కె.ఎస్.ఎన్.మూర్తి, ఎస్.వి.సుబ్బరావు, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి కె.లెనిన్, కెవిపిఎస్ నాయకులు కాకర్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా సోలార్ ప్యానల్ యూనిట్ల రిజిస్ట్రేషన్,స్థాపన

– అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్** : ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలులో భాగంగా సోలార్ పానెల్ యూనిట్ల రిజిస్ట్రేషన్, స్థాపన ప్రగతిని మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఈ పథకం అమలు మందకొడిగా సాగడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం విస్తృత స్థాయిలో అమలు చేయడానికి రాష్ట్రంలోనే అనువుగా ఉన్న ఏకైక జిల్లా పశ్చిమగోదావరి జిల్లా అన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న జిల్లాలోనే ఈ పథకాన్ని అమలు చేయలేకపోతే రాష్ట్రంలో ఎక్కడ పెద్ద స్థాయిలో అమలు చేయలేరున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైన జిల్లాలో అమలు టాప్ రెండు, మూడు స్థానాల్లో ఉంటుందని అటువంటిది ప్రధాన మంత్రి సూర్యా ఘర్ యోజన పథకం జిల్లాలో నత్త నడకన నడుస్తుందన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి రాబోయే రెండు నెలలో రాష్ట్రంలో రెండు, మూడు స్థానాలకు చేరేలా కృషి చేయాలన్నారు. బ్యాంకు రుణం మంజూరులో ఎటువంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని బ్యాంక్ అధికారులును ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా విద్యుత్ శాఖాధికారి ఏ.రఘునాథ్ బాబు, డిఇలు, ఏఇలు, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరవాసరం మండలంలో అక్రమ మట్టి రవాణా జోరు





**భీమవరం,మేజర్ న్యూస్** : వీరవాసరం మండలంలో అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతోంది. మట్టి వ్యాపారస్తులు ధనార్జనే ధ్యేయంగా మితిమీరిన వేగంతో అధిక లోడ్లతో కనీస రక్షణ చర్యలు కూడా తీసుకోకుండా ట్రాక్టర్,లారీలతో మట్టిని తరలిస్తుండడంతో మట్టి బెడ్డలు రోడ్డు మీద పడి రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. మితిమీరిన వేగంతో వెళ్లడం వల్ల గ్రామంలో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసిన అధికార పార్టీ నాయకులు ట్రాక్టర్లకు, లారీలకు ఒక్కొక్క దానికి కొంత మొత్తాన్ని టాక్స్ రూపంలో లక్షల్లో వసూలు చేసి వారికి సరిపెట్టినట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దానికి తగ్గట్టుగానే గ్రామ రెవెన్యూ అధికారులు ఈ విషయంపై వివరణ కోరుతుంటే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. ఒకరు నేను సెలవులో ఉన్నాను ఈరోజు విధులకు వచ్చాను విషయం నాకు తెలియదు అని తప్పించుకుంటే వేరొకరు ఆ మట్టి తోలకాల విషయం నన్ను అడగకండి నాకు బీపీ వచ్చేస్తుంది అంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ని వివరణ కోరగా మట్టి వ్యాపారస్తులను అడ్డుకోవద్దంటూ మంత్రి, ఎమ్మెల్యే ఫోన్ చేసి చెప్పారని అందువలన ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు తెలిపారు.బీజేపీ వీరవాసరం మండల అధ్యక్షుడు వేంద్ర దివాకర్ స్పందిస్తూ,కూటమి ప్రభుత్వం గుంతలు లేని మంచి రోడ్లు వేసిందని,కానీ అక్రమ మట్టి రవాణా వల్ల రోడ్ల పరిస్థితి మళ్లీ అధ్వాన్నంగా మారిందన్నారు. అధికారులను తక్షణమే స్పందించాలని కోరుతూ, మట్టి వ్యాపారస్తులు కూలీలతో రోడ్లను శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు.

# సాక్షి కార్యాలయంపై ఎటువంటి దాడి జరగలేదు : డిఎస్పి



**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు జిల్లా సాక్షి కార్యాలయంపై ఎటువంటి దాడి జరగలేదని, సాక్షి కార్యాలయం వద్ద తెలుపుతున్న నిరసనలకు పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేసామని డిఎస్పి శ్రావన్ కుమార్,3 టౌన్ సిఐ కోటేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం రాత్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాక్షి కార్యాలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఒక ఫర్నిచర్ సంస్థకు సంబంధించి పర్నిచర్ను తగలబెట్టారు. దీంతో సమాచారం అందుకున్న 3 టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు అదే సమయంలో సాక్షి కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు నిరసనకారులు అక్కడకు చేరుకోవడంతో కొంత గందరగోళం నెలకొంది. అంతేగాని ఫర్నిచర్ దహనానికి నిరసనకు ఎటువంటి సంబంధం లేదని డిఎస్పి వెల్లడించారు.

# దళిత చిన్నారులకు చదువే ఆస్తిగా తల్లిదండ్రులు ఇవ్వాలి




**ఏలూరు,మేజర్ న్యూస్** : దళిత చిన్నారులకు చదువునే ఆస్తిగా తల్లిదండ్రులు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్,రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ పిలుపునిచ్చారు.శనివారపుపేట గవరవరం దళితవాడలో విద్యా ఆవశ్యకత పై గ్రామ–బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగపరంగా సంక్రమించే విద్య,వైద్య,ఇతర ఉపాధి రంగాల్లో రాణించాలంటే ప్రభుత్వం అందించే విద్యా సౌకర్యాలను అందిపుచ్చుకొని దళిత చిన్నారులంతా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ గ్రామ బాటలో రాష్ట్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బయ్యారపు రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్య అనబడే మూడో నేత్రం ప్రతి దళితుడు కలిగి ఉండాలని,పాలేరు,కూలి పనులు పనులకు స్వస్తి చెప్పి విద్య మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు నారపాం కృష్ణ, బీఈడీ కంప్లీట్ చేసిన స్టూడెంట్స్, తదితర ఎస్ సి నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల దోపిడీపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం



**భీమవరం,మేజర్ న్యూస్** : స్థానిక వంశీకృష్ణ నగర్ లో నారాయణ విద్యాసంస్థల్లో పుస్తకాల విక్రయాలు, అధిక ఫీజుల వసూళ్లను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి. గణేష్, కార్యదర్శి టి. ప్రసాద్ మంగళవారం ఆందోళన చేపట్టారు.నారాయణ విద్యాసంస్థల ఎదుట ఎస్ఎఫ్ఐ చేసిన ఆందోళనలో వారు మాట్లాడుతూ,లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మలుస్తు న్నారన్నారు. విద్యాశాఖ అధికారులు ఇవన్నీ చూచీ చూసనట్లు ఉండటంపై తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. ఒక్క బ్రాంచ్కు అనుమతి తీసుకుని పది బ్రాంచులు నడుపుతున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుర్తింపు లేని విద్యాసంస్థల జాబితాను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద్, కమిటీ సభ్యులు రోహిత్, సింధు, పట్టణ నాయకులు కె. రోహిత్, ఎన్. సాయి ఫణి కుమార్, రమాదేవి, ధనుష్ తదితరులు పాల్గొన్నారు

# యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలి

## - టేకూరు గిరిజన గ్రామంలో జిల్లా ఎస్పీ శివ కిషోర్ పర్యటన





**వేలేరుపాడు,మేజర్‌న్యూస్** : మారుమూల ఏజెన్సీమండలమైన వేలేరుపాడులో మంగళవారం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ఆకస్మికంగా పర్యటించారు. వేలేరుపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించి మండలానికి సుమారు 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న టేకూరు అనే గిరిజన గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.రానున్న రోజుల్లో గోదావరి నదికి వరదలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉండటంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఎల్లప్పుడూ పోలీసుల సహకారం ఉంటుందని తెలియజేశారు. అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని,యువతీ యువకులు చదువుల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తేనే జీవితంలో స్థిర పడవచ్చని సూచించారు.విద్యార్థుల చదువుల విషయంలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. చెడుఅలవాట్లకు బానిస కాకుండా యువత ఆటల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు బిస్కెట్లు ,యువతకు వాలి బాల్ కిట్ లను పంపిణీ చేశారు.అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ఎస్ఐ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# ప్రకృతి ప్రేమికులందరూ అగ్నిహోత్రం చేయొచ్చు

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : ప్రతిరోజు సూర్యోదయ, సూర్యాస్తమయాలలో అగ్నిహోత్రం చేసి ఆ సువాసన స్వీకరించటంతోనే శరీరంలో ఉన్న కొన్ని దుష్పరిమాణాలు పోతాయని ఆరా ఫౌండేషన్ యోగా గురువు కరిబండి రామకృష్ణ తెలియజేశారు. కొబ్బరి తోటలోని బోగవిల్లి రాజేశ్వరరావు, సుజాత దంపతులు వారి నివాసంలో ఈ క్రతువు ను నిర్వహించారు. ఈ క్రతువు ద్వారా దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కలుగుతుందని, మానసిక రుగ్మతలు తొలగి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండడానికి దారితీస్తుందని రామకృష్ణ తెలియజేశారు. కోవిడ్ వంటి వ్యాధులను సైతం దరి చేరకుండా చేయగలిగే శక్తి ఈ అగ్నిహోత్రానికి ఉందని, వేద కాలం నుండి ఆచరిస్తున్న ఈ అగ్నిహోత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. బోగవిల్లి రాజేశ్వరరావు, అపర్ణ ప్రసాద్ పలువురు వారి అనుభవాలను అగ్నిహోత్రం వల్ల కలిగే ప్రయోజనాలను పూర్వీకుల ఆచరించిన విధి విధానాలను తెలియజేశారు. ఈ క్రతువులో నున్న నాగేశ్వరరావు, రాజు, ఎల్ఐసి త్రిమూర్తులు,శిష్య బృందం పెద్ద సంఖ్యలో మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.



# 100 మీటర్ల నల్ల జెండాతో మహిళల నిరసన జ్వాలలు

## - కూటమి మహిళలచే భారీ మానవ హారం




పాలకొల్లు మేజర్ న్యూస్: మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిన సాక్షి ఛానల్, పత్రికను వ్యతిరేకిస్తూ వంద మీటర్ల జెండాతో కూటమి మహిళలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి, జనసేన, భాజపాలకు చెందిన కూటమి మహిళలు చేయి చేయి కలుపుతూ నల్ల జెండాతో పాటు నల్లటి బెలూన్లు పట్టుకొని భారీ మానవహారం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి, పట్టణ వార్డు నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాక్షి ఛానల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాజధానిపై విషపూరిత వ్యాఖ్యలు ,మహిళలను అసభ్యంగా మాట్లాడిన సాక్షి పేటెంట్ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస రావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అందుకు బాధ్యులైన జగన్,సతీమణి భారతి రెడ్డిలు క్షమాపణ చెప్పాలని, సాక్షి ఛానల్ ను, పత్రికను మూసివేయాలని మహిళలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళలను అసభ్యంగా మాట్లాడిన కార్యక్రమాన్ని ప్రచారం చేసిన సాక్షి ఛానల్ పై మండిపడ్డారు. సొంత తల్లిని, చెల్లిని దగా మోసం చేసిన మహిళా ద్రోహి జగన్ అని వాక్యానించారు. ప్రధాన రహదారి వెంబడి జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కి ఎటువంటి ఇబ్బంది కలక్కుండా పార్టీ శ్రేణులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ల పాలకొల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దబ్బా ఎస్తేరు రాణి, కార్యదర్శి పెండ్యాల భవాని, సంగుల విజయలక్ష్మి,పులి మాధురి, అంబాల లక్ష్మీ జ్యోతి, మద్యమహాలక్ష్మి,రెల్లి రమాదేవి, కాసాని శశిరేఖ, పోతుల మంగాదేవి,ద్రాక్షరపు జ్యోతి,తాళ్లూరువిజయలక్ష్మి, కౌరు నాగలక్ష్మి,కొండేటి లక్ష్మి, పారుపల్లి కనకదుర్గ,పాల నాగలక్ష్మి, తాళ్లూరు విజయలక్ష్మి, దేవగానుగుల వరలక్ష్మి,జనసేన వీర మహిళలు మైగాపుల పద్మ, రియా ఇంటికి క్రాంతి, వాక నాగమణి, మురాల విజయలక్ష్మి,బీరా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.ఈ నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పెచ్చెట్టిబాబు, గండేటి వెంకటేశ్వరరావు, మహమ్మద్ జానీ, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, శిడగం సురేంద్ర, కొల్లు ప్రసాదు, పీతల శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, అల్లం తాతాజీ, సలాది బాబు, నాయుడు మల్లుల వెంకట్, గాదే చిన్న వెంకన్న, తమ్మినేడి సత్యనారాయణ,రావాడ్ వెంకటేశ్వరరావు, మద్దు సత్యనారాయణ,ముచ్చర్ల శ్రీనివాస్,మేడిశెట్టి కేశవ, వందరపు శ్రీనివాస్, వాకా శ్రీనివాస్,అన్నా బత్తుల దుర్గారావు, మండల రాంప్రసాద్, కిలారి రామారావు, తదితరులు వచ్చి సంఘీభావం తెలిపారు.

# శ్రీ చైతన్య స్కూల్ బుక్స్ గోడౌన్ సీజ్



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** శ్రీ చైతన్య స్కూలు నందు నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తూ, పేద, మధ్య తరగతి విద్యార్థులకు భారంగా పదివేలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు, రావడంతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం స్కూలు యాజమాన్యం తో సంప్రదించి తనిఖీలు నిర్వహించారు, రెండు గదులలో అధికంగా స్టాక్ పెట్టి విక్రయాలు సాగిస్తున్నట్లు రుజువు కావడంతో, పాలకొల్లు ఎంఈఓ 2 శర్మ కు ఫోన్ చేసి రప్పించారు, ఎంఈఓ పరిశీలించి స్కూల్ యాజమాన్యం వైఖరిని డిఇఓ కు చరవాణి ద్వారా మాట్లాడగా ,పుస్తకాలు ఉన్న రెండు గదులను సీజ్ చేయమని డిఈఓ ఆదేశాల మేరకు, ఎంఈఓ రెండు గదులకు సీలు వేసి సీజ్ చేశారు మూడు రోజులలో యాజమాన్యం డీఈఓ కు వివరణ ఇవ్వాలని, కోరారు, ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ కార్యదర్శి ఎస్ రవితేజ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక వసూలుకు పాల్పడుతున్నాయని, అటువంటి సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనుబాబు, ఎస్ సత్యసాయి, ఆర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌బిచర్ల పీహెచ్ సీని తనఖీ చేసిన జిల్లా వైద్యధికారి



**నర్సాపురంరూరల్, మేజర్ న్యూస్:** మండలం లోని ఎల్బిచర్లలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయ్ మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలనిసిబ్బందికి సూచించారు. ప్రజలు ఏఅవసరం మీద వచ్చిన వెంటనే స్పందించి వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి డాక్టర్ మాధురి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును తిరస్కరించాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారిన విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ను తిరస్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు పిలుపునిచ్చారు. భీమడోలులోని పార్టీ కార్యాలయంలో మండల శాఖ సమావేశం మంగళవారం కట్టా భాస్కరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా లింగరాజు స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని కోరుతూ గోడపత్రికలను ఇతర సహచరులతో కలిసి విడుదల చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోడీ, పారిశ్రామికవేత ఆదాని లకు అనుకూలంగా అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపుకు అనుకూలంగా వ్యవహరించిందని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ దానిని వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేశారన్నారు. కానీ అధికారంలోనికి వచ్చిన తర్వాత స్మార్ట్‌మీటర్ల బిగింపు అనుకూలంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల విద్యుత్ వినియోగదారులపై భారాలు పెరుగుతాయని, ఇదే క్రమంలో స్మార్ట్ మీటర్ల బిగింపును తిరస్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోశాఖ కార్యదర్శికె. వెంకటేశ్వరరావు, నాయకులు పి .నాగరాజు, టి. రత్తయ్య, ఎం వీర్రాజు. పాల్గొన్నారు.